ఆంధ్రభూమి వివిధ వార్షికాంకము

ఆదివారం, 26-9-1976

జనారణ్యం

అమ్మా...అమ్మా...,
ఎవరూ ఇంటో...,
ఎవరూ లేరా...
రమా...రమా...
ఎక్కడ నచ్చారే అస్తమానం విద్దురే
ఛీఛీ...
అంతా నాకర్మకొద్దీ దొరికారు
ఒరే రవీ...రవీ...
బలేతయారయ్యాడురా. అరగంటనుంచి
తలుపు కొడుతున్నా ఒక్కరూ బయటికి
రాడు. ఇక అర్ధరాత్రయిరే నాకర్మ
వీల్లేం తలుపు తీస్తారు. రామలింగ
చేయాల్సిందే. అందరూ అందిరే.
వాల్మీకి రామాయణంలో కుంతికర్ణుని
పాత్ర మావాళ్ళ కొరకే సృష్టించారో

కథానిక

ఏమో అస్తమానం తిండి నిద్దుర.
పొయ్యిమీదికి కిలో బియ్యం పంపా
దింపలేదు కాని ఒక్కొక్కడు కిలో
బియ్యం తింటారు. ఒక్కొక్కడు
బొర్ర పెంచుతారు కానిబుర్ర పెంచడు
పాపం వాళ్ళేచేస్తారు. ఉద్యోగం
ఉద్యోగం అని రొద్దెంబడ తిరుగు
మనడం నాదే బుద్ధితక్కువ. మారమ
నయమనిపిస్తుంది. ఎవడోసాకీవాడుతో
స్నేహంచేసి ఆపాకీ ఉద్యోగమైనా
సంపాదించింది. అదికూడానాకదొరక
డం లేదు. అంతలో తలుపువచ్చాడు.
అమ్మ మహంకాళి ప్రత్యక్షమయ్యింది.

అమ్మా...అమ్మా అంటుండగానే
ఓబొజ్జగణపతి తలక్రిందికేసుకొని
గుడిపై వెనుక నొక ఆడిందాడు.
శ్రీకాంత్ అతన్ని చూస్తుండగానే ఒలు
మండిపోయింది. చేతిలో పిస్టల్ ఉంటె
తక్షణమే అమ్మనుకాల్చేవాడిలా తయా
రయ్యాడు. కాని ఏంచేయగలడు
గుండెనిబ్బరంలేగడంలేదు. కళ్ళలోని
కన్నీరు ఒక్కొక్క బిందువై రాలిపో
తున్నాయిరోజు వచ్చిపోయే నాన్నల్లో
ఇతడెన్నవ నాన్నలో. అయినా అమ్మ
పంపాదనపైనేజతకాలిమరి. శ్రీకాంత్
హృదయం ఒక్కసారి వ్రుంచించి
పోయింది. శ్రీకాంత్ పెదవులపై
చిరునవ్వు తెచ్చుకుని, విన్న వచ్చి
పోయిన ధర్మరాజు తన ఆఫీసులో
అటెండర్ ఉద్యోగం ఇస్తానన్నాడు.
ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ మొభాన
యిరువై రూపాయలు పారేవి కాలు
కూడాతెచ్చుకున్నాడు. రేపేఇంటర్వ్యూ
ధర్మరాజుగారు రెండువందలు ఇవ్వ
మన్నాడు. ఇస్తానని అన్నాను. అమ్మా
రెండురోజులుపోతే మన కష్టాలన్ని
పారిపోవాల్సిందే రేపటిలోగా రెండు
వందలిసాపుకదూ మా అమ్మమంచిది
అంటు కాళ్ళపై వాలిపోయాడు.

* * *

తెల్లవారింది. ఈరోజు ఇంటర్వ్యూ
పట్టణానికి వెళ్ళాలంటె మూడుగంటల
ముందుగానే వెళ్ళాలి. నిన్న అడిగిన
రెండువందలు లేనన్నట్టుగా తలూపే
నింది అమ్మ. చెల్లాయి రమ ఉపయం
అత్త వారింటికి పోయే ముందర ఉన్న
కాస్త యిరువై రూపాయలు తానేతీసు
కెళ్లింది. ధర్మరాజుగారు ఉద్యోగం
ఇవ్వడానికి ఎక్కడ జంకుతాడోఏమో.
మరోవాడెవడైనా యీకాస్త అగకాశం
తూర్చేస్తాడన్నది భయం. ఎక్కడగుడిసె
పాపయ్యను సైకిల్ అడుగుకొని
తిన్నగా బయలుదేరాడు. ఎలైదాటాడో
లేదో కాని సైకిల్ పెనక పయ్యాలగాలి
పోయింది. సైకిల్‌దిగి సైకిల్
టాక్సీకి వెళ్ళి రెండవపయ్యాల్లో గాలి
కొట్టమన్నాడు జేబులో చూసేసరికి
పావలా!

కుర్చీలో కూర్చున్నతను "మార్ నే
బాలా కొయినయ్యే" అన్నాడు. సార్
నేను కొట్టుకోనా? బాలా అర్జంటుగా
పని వుంది ప్లీజ్ గాలి కొట్టు కొమ్మం
టారా. టాక్సీవాడు అచ్చ తెలుగులో

నాళేశ్వరం శంకర్

మాట్లాడుతూ" బాబు గాలి కొట్టడానికి
ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ కు వ్రాసాను
బహుశ రేపు ఎంప్లాయ్‌మెంట్ నుంచి
పంపులే వచ్చే పోయవారం సెలక్ట్
చేసుకుంటాం. మంగళవారంనుండి
గాలి కొట్టేటాన్ని అపాంట్ చే సు
కుంటాం. బుధవారం రా నాయన"
అంటూ కుర్చీలో కూర్చున్న గాంధీ
టోపీ మనిషి సమాధానం.

* * *

ఛీ ఛీ...ఇమ్మనిషి మరో టాక్సీవాడి
దగ్గరకు వెళ్ళాడు. బాబు వెనక
పయ్యాలో హవాలేదు కొట్టమన్నాడు.
వాడికి రెండు రోజులనుండి గిరాకే
లేదు. కడుపు మాడిపోతుంది. శ్రీ
కాంత్ సైకిల్ దొరకగానే బలే చాన్స్
అనుకున్నాడు. సార్ ఇప్పుడు గాలి
కొడతాను అంటూ సైకిల్ గా లి
కొడుతు కొడుతు ఓ నూదిమొనలో
మెల్లిగా రంధ్రం చేసాడు. సా ర్
సైకిల్లో గాలి కొడుతున్నానే కాని
ఎక్కడం లేదు సారి, పంచ్‌వర్
ఇందో ఏమో చూడమంటారా సార్.
మీరు కాసీ త్రాగిరండి అంతలో చేసి
పెడతాను.

శ్రీకాంత్ అలోచించాడు. "పంచు
వర్" చేయగలితే చేయని. కాళ్ళు
కడుపులు మొక్కి తీసుకుందామను
కుంటాడు. ఏ సైకిల్ బాబాయ్
ఇప్పుడు వస్తాను రడీగా ఉంచుకావు
కదూ అంటూ వెళ్ళి పోయాడు.

టాక్సీవాడు మరోమూడు రంధ్రాలు
చేసి. మెల్లిగా చేసుకుంటూ కూర్చు
న్నాడు. రెండు గంటల కాలచక్రం
గిర్రున తిరిగిపోయింది. ఇంటర్వ్యూ
టైమ్ ఒక గంట ఈ వ ది మె ళ్ళు
ఇప్పుడు వెళ్ళాలన్న భయం తనను
ఆవరించి పోయింది. సారీ మొత్తం
రెం డు రూ పా యలు అన్నాడు.
చిన్నాదో లేదో కాని మరీ గాబరావడి
పోయాడు.

చూడండి టాక్సీగాడు నా దగ్గర
పావలా ఉంది. ఈరోజు నాకు
ఇంటర్వ్యూ. రేపు మీకు తప్పనిసరిగా
రెండు రూపాయలు ఇచ్చి వేస్తాను.
మీకు పుణ్యముంటుంది యీమేలు
చేస్తే అంటూ చేతులు జోడించాడు.

నాకు కడుపు మాడిపోతూ ఉన్నది
వీకోపం దుకాణం పెట్ట లేదు.
"మేరా దో రూపయ్ పేకో." సైకిల్
లెగ్ జావ్. క్యాబాత్ కర్ తెయ్ హం
పుకట్‌కు చేస్తానన్నకున్నావా. చెల్ దే
వర్ దో రూపయ్ వికాలో బాద్‌మె
సైకిల్ లేవ్. అనగానే పదరాపంత
కోసం వచ్చింది. వీడిలా వినడమ
కున్నాడు. నాదెగ్గర ఒక్కపైపాలేదు
ఏంచేస్తావో చేసుకో అంటూ సైకిల్
తీసాడు. టాక్సీవాడికి మరి కోపం
పెరిగింది. సైకిల్‌తీసి లోపలపెట్టాడు
ఎవడివి తోడకవస్తావో లోపలకురా?
మగర్ సైకిల్ నైదేతుం అన్నాడు.
శ్రీకాంత్‌కు కోపం పెరిగింది. తాను
ఇంటర్వ్యూకు వెళ్ళకపోతే "తన జీవి
తం చావులో స్నేహంచేసినట్టే" అను
కున్నాడు. ఆకాస్త గంటకూడా టాక్సీ
వాడితో బతిమాలుడుతోనే పోయింది.
ఇక అగ్రహం పట్టలేక తెగించాడు.

ఒరేయ్ సైకిల్ ఇస్తావా ఇవ్వ లేక
పోతే విస్మిచేస్తానో అంటూ సైకిల్
మళ్ళి తీసాడు ఒకరిపైఒకరు కొట్టు
కోవడానికి పాలుపడ్డాడు. చుట్టూజనం
పోగయ్యింది. ఎవేవో గుసగుసలాడు
తున్నారు. కానిఒక్కడు విడిపించడం
లేదు శ్రీకాంత్. టాక్సీవాడు నడి
రోడ్డుమీద మల్లయుద్ధం చేస్తున్నట్లు
ఇద్దరూ కొట్టుకుంటున్నారు టాక్సీవాడు
శ్రీకాంత్‌ను గేడెము బాదినట్లు బాదు
తున్నాడు. కాని ఒక్కడు విడిపించే
మొగాడు ముందుకు రాలేకపోయాడు.
పాపం శ్రీకాంత్ నొదట బాలా పెద్ద
దెబ్బతగిలింది. నేలపై పడిపోయాడు
రకం కొడుతుంది. అంతలో పోలీసు
వాడు వచ్చి రిజర్వులో వేసుకుని హాస్పి
టల్‌కు తీసుకు వెళ్ళాడు.

పల్లె-పట్నం

బి. మురళీధర్

ఇక్కడ కన్నీళ్లూ
చిర్నవ్వుల పలకరింపులు
ఇని తొలివసంతంలో
కోయిల కలవరింపులు!
అక్కడా కన్నీళ్లూ-
చిర్నవ్వుల పలకరింపులు
కాని స్వార్థపుఅగ్నికి అని
అజ్ఞాపు చిలకరింపులు!
ఇక్కడ స్వాగతం పలుకుతాయి-
కాపు కన్నెల వడుచు వన్నెల
తీపు సొగసుల తోరణాలు!
అక్కడా పలుకుతాయి- రమ్మని!
తీపు సొగసుల తోరణాలు!
నిజానికవి-
చేదురంగులో ముంచిన
కాగితపు పూలు గ్రుచ్చుకొని
స్వాగతం పలికే
పంచరంగుల పంచ 'దారాలు'

తొలి అంతరిక్ష వాహనం సిద్ధం

వాషింగ్టన్: అమెరికా తొలిస్పేసు
షటిల్ వాహనం తయారైంది. నలుపు
తెలుపు మాడిపచ్చంగల ఈ కొత్త
వ్యోమ వాహనాన్ని సెప్టెంబరు 17
నుంచి జనులు చూస్తున్నారు.

ఈ తొలి వ్యోమనౌకల ప్రదర్శన
ఉత్సవంలో జాతీయ వ్యోమ సంస్థ
(నాసా) ఎడ్మినిస్ట్రేటర్ జేమ్స్ సి.
ఫ్రేజర్. అ మె రి క న్ సెనేటర్లు,
కాంగ్రెస్‌మన్‌లు పాల్గొంటారు. ఈ
ఉత్సవం పామ్‌డేల్ (కాలిఫోర్నియా)
లోని నాసా-రాకెట్ అంతర్జాతీయ
వ్యోమ విభాగ కేంద్రంలో జరుగు
తుంది.

ఈ తొలి షటిల్ వాహనానికి
"ఎంటర్ ప్రైజ్" అని నామకరణం
చేశారు. దీని పొడవు 37.19 మీటర్లు
(122 అడుగులు) విమానంలోలాగా
భూమికి-అంతరిక్షానికి మనుషుల రాక
పోకలకు దీన్ని వినియోగిస్తారు. 1980
లో అంతరిక్ష యానానికి భూమిపై
ప్రాంతి పరిశోధనకు ఇది ఎలిక
వస్తుంది. అంతరిక్ష యాత్రలను కూడా
సాధారణ విమానయాత్రా లవలె సురక్ష
తరం చేయాలన్న లక్ష్యానికి ఒక
అడుగు చేరువుగా నచ్చేయనటానికి
ఈ వారంలో జరిగే ఈ షటిల్ నౌక
ప్రదర్శనం ఒక నిదర్శనం

ఈ షటిల్ వాహనం సుమారుగా
డిసి-9 విమానమంత ఉంటుంది.
దీన్ని రెండు మన ఇంధన రాకెట్లలో
ప్రయోగిస్తారు. ఇంకా దీనిలో మూడు
రాకెట్ ఇంజను ఉంటాయి. ఈ రాకె
ట్లను మళ్ళీ మళ్ళీ ఉపయోగించుకో
వచ్చు. ఈ వాహనంలోని ముఖ్య
ఇంజన్లకు ఒక టాంకునుంచి ఇంధనం
సరఫరా అవుతుంటుంది. బాకీ అయిన
టాంకును మాత్రం వదలివేస్తారు. ఈ
వాహనం రాకెట్‌లాగానే నిటారుగా
పైకి లేస్తుంది. అయితే దిగేటప్పుడు
మాత్రం నేలమీద విమానంలాగానే
దిగుతుంది. దీన్ని ఎన్నిసార్లయినా
ఉపయోగించుకోవచ్చు.

ఈ వాహనంలోని ముఖ్య భాగాలు
ఒక రెండస్తుల ప్లైట్ డెకర్. సామాను
పెట్టుకొనే గది ఈ గదిలో కృత్రిమ
ఉష్ణగ్రహాలను ఉంచటానికి, వ్యోమ
పరిశోధనలు చేయటానికి, ప్రయా
ణీకుల విశ్రాంతికి భోజనం చేయ
టానికి, ఇతర పనులు చేసుకోటానికి
బాగా ఉంటుంది దీనిలో నెల రోజుల
పాటు ఏడుగురు ప్రయాణం చేయవచ్చు

ఇక దీని రెండస్తుల క్యాబిన్‌లో
2,520 మనవుడుగుల బోటు
ఉంటుంది. పైఅంతస్తులో పయింగ్
కంట్రోల్ బ్రా. ఇతర యాంత్రిక
భాగాలుఉంటాయి. క్రింది అంతస్తులో
ఈ వాహనంలో ప్రయాణంచేసే శాస్త్ర
ఇంజనీరింగునిపుణులు పనిచేయటానికి
కావలసిన బోటు ఉంటుంది.

"ఎంటర్ ప్రైజ్" వాహనం అంతి
రిక్షంలో పలు కార్యాలు నిర్వర్తిస్తుంది
దీని 60-అడుగుల పొడవుగలకార్గో బే
సామాను ఉండేబోటునుంచి కృత్రిమ ఉప
గ్రహాలను భూప్రదక్షిణ కక్ష్యలోకి
ప్రయోగించవచ్చు రిపేరు నిమిత్తం
తిరిగి వాటిని రప్పించవచ్చు. ఈ
కార్గోబేలో వ్యోమ లేబరేటరీ కూడా
ఉంటుంది. దీన్ని యురోపియన్ వ్యోమ
పరిశోధన సంస్థవారు నిర్మించారు
ఈ సంస్థలో 10దేశాలవారున్నారు
మొదటి స్పేస్‌లాబ్ యాత్ర 1980లో
జరుగుతుంది.

ఈ స్పేస్‌లాబ్‌లో అస్ట్రానమీ.
హెలియోఫిజిక్స్ స్టోవీజిక్స్, జీవపరిశోధన
జీవ సాంకేతికి పరిశోధనలు. భూలో
కానికి సంబంధించిన పరిశీలనలు
వగైరా జరపటానికి కావలసిన పరి
కరాలన్నీ ఉన్నాయి.

రెండవ స్పేస్ లాబ్ యాత్రలో
ప్రయోగాలను ఎర్పాటుచేసే నిమిత్తం
ప్రతిపాదనలను పంపవలసిందిగా
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్త
లను కోరటం జరిగింది.

స్పేస్‌లాబ్-1ను ప్రయోగాల నిమి
త్తం ప్రెషరైజ్‌డ్ (పీడన) క్యాబిన్‌లో
అమర్చారు. కాగా స్పేస్‌లాబ్-2ను
డెక్ మీద అదనపు ఎర్పాటు చేసారు
షటిల్ వాహనంలోని పేయిట్ డెక్
లోపలనుంచి దీన్ని కంట్రోలుచేస్తారు.
దీనికోసం కెనడా ప్రభుత్వం పొడవైన
రిమోట్ కంట్రోలు హస్తం ఒకటి
నిర్మిస్తున్నది దానిలో బయటి పరి
కరాలను, అంతరిక్షంలో పరిశీలించే
కృత్రిమ ఉపగ్రహాలను కంట్రోలు
చేయవచ్చు.

ఎంటర్ ప్రైజ్ షటిల్ వాహనం
1977 జనవరి నుంచి పరీక్షలు ప్రారం
భిస్తుంది. కాలిఫోర్నియాలోని వాహకు
లెండిన పెద్ద దెగ్రేడ్ పరిశోధన
కేంద్రంలో దీన్ని ఒక బోయింగ్-747
విమానం పై పున అమర్చుతారు.
ఎప్రిలిలో ఈ విమానం, షటిల్ వాహ
నాన్ని మూపున వేసుకొని భూమి
మీదుగా తిరిగి వస్తుంది.

అలా 15 సార్లు ప్రయోగ యాత్రలు
జరిగిన తరువాత జూన్‌లో షటిల్
వెలలు ఈ వాహనంలోకి ఎక్కి
బోయింగ్ 747 విమానంలో పాటు
ప్రయాణంచేసి వస్తారు. జూలైలో,
బోయింగ్ విమానంనుంచి ఎంటర్
ప్రైజ్‌ని అది భూమికి 28,000 అడు
గుల ఎత్తున ఉండగా విడిచిపెడతారు.
అప్పుడు ఈ వాహనం ఎనిమిది
మైళ్ళు ప్రయాణం చేసి మామూలు
విమానాశ్రయంలో దిగుతుంది.

1979లో ఎంటర్ ప్రైజ్ వాహనం
రెండవ మోడల్‌ను మనుష్యులతో
ప్రయోగిస్తారు. ఆ విధంగా అరు
ప్రయోగాయాత్రలు అయిన తరువాత
1980లో అసలుయాత్రలకు దీన్ని సిద్ధం
చేస్తారు.

దీనిలో ప్రయాణంచేసే తొలి వెల
ను అపోలో వ్యోమగాములనుంచి
ఎంచుకుంటారు. ఇం దు కోసం,
హూస్టన్ (టెక్సాస్)లోని జాన్సన్
స్పేస్ సెంటర్‌కు ఇప్పటికే 28మందిని
ఎలిపించాడు.

మళ్ళీ ఇప్పుడు నాసా 15 మంది
అదనపు వెలలను. 15మంది "యాత్రా
బృందంలో" శిక్షణలు చేసుకోవటం
ప్రారంభించింది.

దోమాయణం

"ఛీ! ఛీ!! ఈ ఊళ్ళో ఒక్క
డికీ బుద్ధి లేకుండా
పోయిందా". అనుకున్నాడు విసుగ్గా
దోమలావ్.

కోమల్రావంటే తెలియక పోవొచ్చు
గానీ-ఆ ఊళ్ళో దోమల్రావు అంటే
తెలియని వాళ్ళెవరూ లేరు. బజారికి
కోమల్రావుకు దోమల్రావనే అ
మర్దొచ్చే పేరు పెట్టింది కూడా అ
ఊరివాళ్ళే.

కోమల్రావ్ పేరుకు తగినట్టుగానే-
గాలివీస్తే ఎక్కడ ఎగిరిపోతాడో.
ముట్టుకుంటే ఎక్కడ కందిపోతాడో"-
అన్నంత కోమలంగా ఉంటాడు.

ప్రతిరోజూ తాను పనిలో వెళ్ళంటే
ఆ ఊరిలోని అడపిల్లందరూ కిటికీ
ల్లోంచీ తలుపుల్లోంచీ. పెరటిగుమ్మా
ల్లోంచి. గోడలోంచి. గొడ్లసాటల్లోంచీ
తననే తొంగిచూస్తున్నట్టుగా అనిపించి
తానూ ఓ గొప్ప అందగాడిననే అను
కునేవాడు కోమల్రావ్— ఉరఫ్
దోమల్రావ్.

కానీ తాను మాత్రం వాళ్ళను
చూసినా చూడనట్టే వెళ్ళిపోయేవాడు.-
అంటే కోమల్రావ్ అపర ప్రవరాఖ్యు
డని కాదుగానీ. అభిమన్యుడంతైర్యం
లేనివాడు కావడం కూడా ఓ కారణ
మని చెప్పొచ్చు.

ఓరోజు పట్నం నుండి వచ్చిన
తరువాత శివరామయ్యకోపం వాళ్ళిం
టికి వెళ్ళేవరికి అయిన ఇంట్లో లేక
పోవడంవల్ల అతని కూతురు నరసమ్మ
(ఇది నరసలక్ష్మికి కోమల్రావ్
ముద్దుగా పెట్టుకున్న పేరు)లో అను
కోకుండా మాట్లాడవలసి వచ్చింది.

మాట్లాడుతున్నంతసేపూ తలమీద
ఓపెద్ద బందనే తినట్టుగా తల భూమి
పై వుపంచి చూపులను పాతాళంలోకి
పనరింపచేస్తూ మాట్లాడాడు. కానీ
తీరా మాట్లాడిన తరువాత ఏం మాట్లా
డాలో తలబద్దలు కొట్టుకున్నా తెలియ
లేదు అంతటిలోనే ఆగకుండా ఆ
ఇంట్లోంచి బయటకు వచ్చేవరికి తడిసి
ముద్దయి ఉన్నాడు.

ఆ తరువాత తన ధైర్యానికి తానే
విస్తుపోయాడు. తాను చిన్నప్పుడు
నరసమ్మతో కలిసి ఆడిన ఆటలన్ని
జ్ఞాపకానికి వచ్చి కొంతసేపు తనను
తానే మరచిపోయాడు.

కోమల్రావు తండ్రిగారైన
వెంకట్రావుదిగారికి ఆ ఊళ్ళోనే ఓ
అందమైన ఇల్లుదున్నా కొన్ని పరిస్థితుల
వల్ల తన కుటుంబంతోసహా పట్నానికి
మారవలసి వచ్చింది. అది జరిగి
నప్పుడు కోమల్రావుకు ఎనిమిదేళ్ళు.

పట్నంలో ఇంటర్ వరకు చదివి
ఇంటరీలోంచి ఇవతల పడలేక అంత
టితో చదువుకు స్వస్తిచెప్పి అనాధారం
పూరిగా మార్చుకొని దాదాపు పన్నెం
దేళ్ళ తరువాత మళ్ళీ ఆ ఊళ్ళో
హీరోలా ప్రత్యక్షమయ్యాడు.

మొదట ఆ ఊరికి వచ్చిన కోమ
ల్రావును చూసి ఆ ఊరివాళ్ళు ఎవరో

'సంనిత'

పగటి వేషగాడనుకొన్నది మాత్రం
నిజం.

కానీ కోమల్రావ్ వాళ్ళపై కోపం
తెచ్చుకోకుండా వాళ్ళ అజ్ఞానానికి
ఆశ్చర్యపడ్డాడు.

ఆ సాయంత్రం ఊరి బయటికి
వాహ్యాళికి బయల్దేరాడు. అక్కడ-
తాను చిన ప్పుడు నరసమ్మకోసం
మామిడికాయలు తెంపడానికని ఎక్కి
కిందపడి మొకాళ్ళు — మోచేతులూ
విరగగొట్టుకున్న మామిడిచెట్టును చూడ
గానే తన చిన్నతనం జ్ఞాపకం వచ్చి
కొంతసేపు అలాగే తన చిన్నతనం
లోకి వెళ్ళిపోయాడు.

—ఆ పచ్చని పొలాలూ, సాయం
కాలపు వీరెండలో బంగారుకాంతిలో
మెరుస్తుంటె-ఆ పొలాలో పనిచేస్తున్న
యువతులు అందాలు. వాళ్ళు గొంతెత్తి
పాడుకొంటున్న పల్లెపాటలూ, వీలా
కాశంలో తెల్లగా ఎగురుతున్న
కొంగలూ-ఇవన్నీ చూసి 'ఆహా! -
ఎవంతలోని సౌందర్యమంతా
పల్లెల్లోనే ఇంది సుమా?' అని తనకు
తాను చెప్పుకొని ఎట్నవాసుల దుర
దృష్టానికి బాధపడుకున్నాడు కానీవు —
"ఇదంతా తాను చిన్నప్పుడే
చూసినా తనకు ఇలాంటి అందం కని
పించలేదేమో...?" అని ఆశ్చర్య
పోయాడు మరికానీవు.

కానీ ఆరోజు రాత్రే ఆ పల్లెటూ
రంలో ఏమిటో పూర్తిగా బోరపడింది
కోమల్రావుకి.

గాలికి పడుకోవటం అలవాటు
కావడంవల్ల పెద్దో చుట్టం వేసు
కొని అప్పుడే నిద్రలోకి జారుకొంటున్న
కోమల్రావ్ హఠాత్తుగా లేచికుట్టి
నట్టుగా చెంపమీద 'చుర్రుక్' మనడంతో
గబగబా కళ్ళు తెరిచాడు.

అందమైన ఆకాశంలో అంతకంటే
అందంగా మెరిసే చుక్కలిమధ్య అంత
కన్నా అందమైన చందురు మరింత
అందంగా ఉరేగుతున్నాడు.

కానీ పాపం కోమల్రావుకు ఆ
అందాన్ని ఆస్వాదించే అవకాశం
ఇవ్వకుండానే కళ్ళుతెరవగానే మళ్ళీ
'చుర్రుక్' మని ముద్దుపెట్టుకుంది ఓ
దోమ.

'—స్స్!—అబ్బ'—అన్నాడు కుడి
చేతో చెంపమీద తడుచుకుంటూ

తమ పార్టీవాడిపై చేయి చేసు
కున్నందుకుపోట్లాటకు దిగుతున్నట్టుగా
'గుయ్(—)' మంటూ దోమలు
గుంపుగా కోమల్రావ్ తలమీద
గుండ్రంగా తిరుగసాగాయ్.

అవి కాస్త చిన్నగా ఉంటే వర్ణం
వడుతుందనుకునే వాడేమో. కానీ
ఒక్కొక్కటి అంగుళం అంత ఉండ
డంలో అవి బాగా బలిసిన దోమలని
కాస్త తొందరగానే పోల్చుకోగలిగాడు

నిద్రాభంగం జరందుకు విసుగ్గా
కళ్ళుచిట్లించి కుడిచేతిని గాలిలో ఆటూ
ఇటూ విసిరి ఆ దోమల్ని దూరంగా
వెళ్ళగొట్టి ఎడమ ప్రక్కకు తిరిగి
కళ్ళు మూసుకున్నాడు

—వెళ్ళి పోయినట్టే అనిపించిన
దోమలు కోమల్రావ్ కళ్ళు మూసుకో
గానే మళ్ళీ చెవి దగ్గర చేరి
"గుయ్(—)య్(—)య్" — మం టూ
సంగీతం పాడసాగాయ్

—సంగీతం బాగానే ఉందనిపించి
ఆనందిద్దామని వినబోయాడు అలా
కళ్ళుమూసుకొనే అలా సంగీతంలో
మైమరచి పోదామనుకొంటున్న కోమ
ల్రావ్ నిద్రపోతున్నాడనుకొని ఓదుష్ట
కోమ చెవిమీద వాలి 'చుర్రుక్'
మనిపించింది.— పరిగ్గా అప్పుడే కోమ
ల్రావ్ కుడిచేతిమీది తన ప్రతాపం
చూపించిందింకోటి.

తటాల్న లేచి కూర్చుని చెవిరుద్దు
కొని, చేతిమీద బరా బరా గోక్కు
న్నాడు— కానీ ఆ దోమలు మాత్రం

(మిగతా 4వ పేజీలో)

పత్రిపూజ అంతరార్థం

"వినాయకునికి పత్రిపూజ చేయడం
మూఢత్వమా? ఇది కేవలం
అనాగరిక తెగల ఆచారమా? మత
మౌఢ్యమా! అనే ప్రశ్నలు నేడు
కలగడం సహజం. గ్రహాంతర జీవ
రాశి ఉనికి అన్వేషణలో మా న వ
నిర్మిత రోదసినౌకలు కేవలం వంకే
కాలను అర్థం చేసుకొని 'అదిదా స
నిక పత్యాలు' అనిష్కరిస్తున్న విజ్ఞాన
యుగంలో పత్రి పూజ అనాగరికంగా
తోడడం అసహజమేమీకాదు. అయితే
వినాయకునికి జరిగే "పత్రి పూజ"ను
వృక్షశాస్త్ర దృష్టిలో పరిశీలిస్తే "పూజ
వెనక" వైజ్ఞానికతత్వ దృష్టి ఉన్నదని
తేట తెల్లమవుతుంది.

మకర సంక్రాంతి, దీపావళి
పండుగలలో ఆరోగ్య మాత్రలకు
ఇచ్చిన ప్రాధాన్యాన్ని వినాయకచవితి
నాడు జరిపే పత్రి పూజకు కూడా
ఇచ్చారు అర్థ దార్శనికులు. చరిత్ర
కందని అతి ప్రాచీన కాలంనుండి
గణపతి ఆరాధన జరుగుతున్నది.
వేదాలలో వినాయకుని ప్రస్తావన
ఉంది. పురాణేతిహాసాలలో గణేశ
లీలలు వర్ణితాలు. ఆదిగణ
వ్యవస్థకు అయన అధిపతి. భరత
నాట్యశాస్త్రాచార్యుడు భరతముని వినా
యకుని "మహాగ్రామణి"గా పేర్కొని
వన్నుతించాడు. భారతీయ విజ్ఞాన
సర్వస్వమైన మహాభారతాన్ని వేద
వ్యాసుడు గణపతిచేత వ్రాయించాడు.
ఈవిధంగా భారతజాతి వినాయకునకు
ఎంతైనా ఋణపడి ఉంది.

వినాయకవి జన్మతిథి భాద్రపద
శుద్ధ చవితి. ఈతిథి ప్రతి సంవత్స
రం ఆగస్టు-సెప్టెంబర్ నెలలలో
వస్తుంటుంది. విఘ్న వినాశనం చేయ
మని ఆ రోజున అయనను
ఆరాధిస్తారు. మతపరంగా ఈపూజకు
ఎంత ప్రాధాన్యం ఉన్నదో విజ్ఞాన
శాస్త్రరీత్యా అంత ప్రాధాన్యం ఉంది.

పత్రిపూజలో వృక్షవిజ్ఞానం

వినాయక చవితినాడు 21 రకాల
పత్రులతో గణాధిపతిని పూజిస్తారు.
ఈపూజకు "ఏకవింశతి ఎత్ర పూజ"
అని పేరు. ఈ 21 రకాల మొక్క
లకు ఔషధులుగా ఎనలేని ప్రాముఖ్యం

"పూరణ్"

ఉన్నది. నిత్య జీవితంలో ఈ 21
రకాల మొక్కలు ఎంతగానో ఉపక
రిస్తాయి. ఈపత్రుల ఔషధ ప్రశస్తి
గురించి తెలుసుకొందాం

1. మాచీపత్రం (మాచిపత్రి) ఈ
ఆకులకు పరివరాలను శుభపరిచే
ప్రత్యేక గుణముంది. ఈనాడు మన
యిండ్ల తోటలో యెందరం మాచిపత్రి
మొక్కలు వేస్తున్నాం?

2. బృహతీపత్రం (కలివి)- ఈ
ఆకులు ప్రసవించిన స్త్రీలకు యెంతో
ఉపకరిస్తాయి.

3. బిల్వపత్రం. (మా రేడు).
ఇదుకు ప్రదేశాలలోని పిటిపీ, గాలిపీ
శుభపరిచే గుణముంది. అందుకే
యీ మొక్కలను దేవాలయాలలో
పెంచుతారు. స్నానానికిముందు ఈ
ఆకు పవడు ఒంటికి రాసుకుంటే
శరీరానికుండే దుర్గంధం పోతుంది.

4. దుర్వాగణ పత్రం (గరిక) వకు
గ్రాపంగా దీని ప్రాముఖ్యం అందరికి
తెలుసు: చర్మ వ్యాధుల నెన్నిటినో
ఇది- బాగుపరుస్తుంది.

5. దుత్తూర పత్రం (ఉమ్మెత్త)
కుక్క కాటు విషాన్ని, తేలు
విషాన్ని. ఎలుక కాటును, యీ ఆకుల
పసరు విరిచి, వెంటనే విశ్రాంతి
నిస్తుంది.

6. బదరీ పత్రం (రేగు) రేగి
ఆకుల మేతవల్ల ఆవులు పాలు
మెక్కువగా యిస్తాయి. ఈ ఆకులను
తిని వాయకులు తమ గ్రాన్ని
కాపాడుకుంటారు.

7. అపామార్గ పత్రం (ఉత్తరేణి)
అన్నిరకాల విషాలను ఈపత్రాలరసం

(మిగతా 4వ పేజీలో)

శాస్త్రీయ పంచాంగావతరణము

"యస్యాః పాదయుగం తథాకర
యుగం చందశ్చకల్పః
క్రమాత్।
వక్త్రం వ్యాకరణం వచో వివరణం
శ్రోత్రం నిరుక్తం వ్యధం।
నేత్రంజ్యోతిష మాయతం నిరుపమం
ప్రాణంతు శిక్షావరా।
తస్యైనోస్తు నమస్కృతి ర్మృతి మహా
మాత్రే జగత్పూజితే"॥
"యథా శిఖామయూరాణాం
నాగానాం మణయోయథా
తద్వద్వేదాంగ శాస్త్రాణాం
జ్యోతిషం (గణితం) మూర్ధనిస్థితమ్"
"సిద్ధాన్త సంహితాహోరా
రూపస్కంధ త్రయాత్మకం
వేదస్య నిర్మలం చక్షుః॥
జ్యోతిశ్శాస్త్రమను త్తమమ్"
"అత్రత్యజేణ శాస్త్రేణ

జ్యోతిర్గణిత విశారద

బిజుమళ్ళ

సూర్యనారాయణ

వినాదాస్తేషు కేవలం
ప్రత్యక్షం జ్యోతిషం శాస్త్రం
తంద్రా త్కాయత్రి పాక్షిణో"

సర్వ శాస్త్రములకన్నిటికినీ వేదము
ఎట్లు శిరోభూషణమైనదో అట్లే
వేదాంగ శాస్త్రములలో జ్యోతిషము
శిరోభూషణమై వెలుగుచున్నది.

ప్రతి శాస్త్రమునకు నొక ప్రత్యేకత
యుండును. జ్యోతిశ్శాస్త్రమునకు ప్రత్య
క్షమే ప్రత్యేకత, ఎత్యక్షమనునది
లేనప్పుడు జ్యోతిశ్శాస్త్రము గుడ్డిదని
పించుకొనును.

"వేదాస్సాంగాధ్యాజకర్మ ప్రవృత్తా
యజ్ఞాహోకా నేసుకాలాశ్రయేణ
శాస్త్రేసస్మాత్ కాలబోధో య
స్యాత్
వేదాజ్జ్ఞాత్యం జ్యోతిషస్యోక్తమ
స్మాత్"

"వేదోహియజ్ఞార్థమభిప్రవృత్తః
కాలానుపూర్వ్యాభిహితశ్చయజ్ఞాః
తస్మాదిదం కాలవిధానశాస్త్రం
యోజ్యోతిషం వేదసవేద యజ్ఞాన్"

వేదములు యజ్ఞాది కర్మలనాచ
రించవలసినదిగా బోధించుచున్నవి.
యజ్ఞాది కర్మలు కాలము నాశ్రయించి
యున్నవి" విద్యోఅన్యశ్చ కాలోద్వౌ
యోగాద్యః పరేశ్వరః। సోప్యజ్ఞాన
వగయ్యోపి దేహీభిక్తాను కంపయా"
అటి కాలము, నిత్యము, జన్యము అని
రెండు విధములు, నిత్యకాలము పర
మేశ్వర తత్వము. అదివాక్కునకు
గాని మనస్సునకుగాని గోచరింపదు.

(మిగతా 4వ పేజీలో)

హైద్రాబాదులో ప్రప్రథమంగా

వస్త్రకళా ప్రదర్శనం

ప్రదర్శనంలో పాటు విక్రయం
భారతకుటీర పరిశ్రమలకు విశ్వవిఖ్యాతిగాంచిన సెంట్రల్
కాటేజ్ ఇండస్ట్రీస్ ఎంపోరియం. జన్‌పథ్, న్యూఢిల్లీవారి కానుక

సెప్టెంబర్ 19 నుండి 28 వరకు

స్థలం: కళాభవన్, (ఎ.పి. లలిత్‌కళా అకాడమీ)
సైఫాబాద్, హైద్రాబాదు

సమయం: ఉదయం 10గం నుండి మధ్యాహ్నం 1గం వరకు
సాయంకాలం 3గం నుండి రాత్రి 8గం వరకు

Central Cottage Industries Em

శాస్త్రీయ పంచాఙ్గావతరణము

(శ్రీ పి. జి. తిరువాలు)

పరతత్త్వము నెరంగిన యోగులు పైతము పరమేశ్వర రూపమగు నిత్య కాలముయొక్క అది మధ్యాంతముల నెమ్రాత్రము నెరుగజాలరైరి. తెలిసి కొనజాలరు కూడా.

"అనాదినిధ్యకాలో రుద్రస్యం కర్షణఃస్మృతః- కలనాత్సర్వ భూతానాం సకాలఃపరికీర్తితః-కర్షణాత్సర్వ భూతానాం సతుసంకర్షణః స్మృతః-సర్వభూత పమత్వాచ్చ పరుద్రః పరికీర్తితః-అనాదిని ధనత్వేన పమమహేశ్వరేశ్వరం-" ఆద్యంత రహితమయిన యీ కాలము సర్వభూతములను లెక్కించునది యగుటచే గాలమనియు, సర్వజీవులను జననమరణ ప్రవాహమున కర్మానుసారముగా విడునటు లాగు నది యగుటచే సంకర్షణుడనియు, సర్వ భూతములందును పమముగుటచేరుద్రు డనియు: ఉత్పత్తి వినాశములు లేని దగుటచే పరమేశ్వరుడనియు విష్ణు ధర్మోత్తరమునందు చెప్పబడినది.

అందువలననే మహర్షులు నక్షత్ర, గ్రహాదులచే గుర్తింపబడిన జన్య కాలమునమనుసరించి సకలశ్రౌతస్మార్తాది కర్మలతరించవలసినదిగ బోధించిరి

"ప్రవహ వాయుసాంగ్రహనక్షత్రాణాం గతి కారణమ్: యేగత్యర్థాసీ ద్జ్ఞానార్థా ఇతి గతేః సంస్థాన ఫలసమానాది జ్ఞానవ్యకారణం ప్రతిపాదకం జ్యోతిశ్శాస్త్రం". జ్యోతిశ్శాస్త్రమనగా గ్రహనక్షత్రాదుల గతులను, గతులకు కారణములను, జ్యోతిశ్శాస్త్రసమ వలన గలుగుపరిణామములను దెలిపికొనుట ఆధారభూతమైన శాస్త్రము. దీనిని అనుసరించియే సర్వజులగు మన ప్రాచీన మహర్షులు గ్రహపరిశోధన ములను గావించి పంచాఙ్గములను రూపొందించుచుండిరి

పంచాఙ్గము పలువిధములుగా జన సామాన్యమునకు పయోగపడుచున్నది. వివిధ మతములకు చెందిన పండుగలు పర్వములు, దేవ, పితృ, ఉపనయన వివాహాది సమస్త కర్మలకు ఆధార భూతమైన అతిథి నక్షత్రాదులను మరియు గ్రహముల స్థితి గతులను తెలిసికొనుటకును పంచాఙ్గముపకరించును.

పంచాఙ్గమునకు సంవత్సర, అయన ఋతు, మాస, పక్ష, తిథి, వార, నక్షత్ర, యోగ, కారణాదులు అంగములు.

"మహర్షులు నవవిధ మానములు నేర్పరచిరి." "బ్రాహ్మం దివ్యం శుభపిత్ర్యం ప్రాజాపత్యం గురో సౌరసౌరందసావనం చాంద్రమార్హం మానవి నైనవ" "చతుర్భిర్వ్యవహారార్థ సౌరచాంద్రర్షసావనైః: బార్హస్పత్యేన షష్ట్యబ్దజ్ఞేయం నాన్యైస్తథిత్యః" "చాంద్రసావన సౌరాణాం మాసానాంతు ప్రభేదతః: చాంద్ర సావన సౌరాను త్రయస్సంవత రా ఇతి'

అవి ఏమనగా (1) బ్రహ్మమానము (2) దివ్య (దేవ) మానము (3) పిత్యమానము (4) ప్రజాపత్యమానము (5) బృహస్పతి మానము (6) సౌర మానము (7) సావనమానము (8) చాంద్ర మానము (9) నక్షత్రమానము

వీనిలో నిత్యము వాడుటకు వలికి వచ్చు మానములు నాలుగు. అవి. (1) సౌర (2) చాంద్ర (3) నక్షత్ర (4) సావన మానములు. పష్ట్యబ్దము లను తెలిసికొనుటకై బృహస్పతి మానమును గ్రహించవలెను. మిగిలా మానములు నిత్యావసరములకుపయోగ పడవు.

సౌరేణద్యువిశోర్మాసం పక్షశ్చ తిథి ముభావపి:
అయనం విషువచ్చైవ సంక్రాంత్యోః పుణ్యకాలతా".

దినరాత్రుల పరిమాణము. షడశీత్యాదులు. అయన. విషువత్, సంక్రాన్త్యాదుల. పుణ్యకాలములు. యివి యన్నియు సౌరమానముచేత నిర్ణయింపబడుచున్నవి.

"అర్కాద్ది విస్పృతః పాచీయ ద్యాత్యహరహశ్శశీ
తద్చాంద్ర మానమం శైస్తుజ్ఞేయా ద్మాసవిధి నిధిః"

సూర్యుని నుండి విడిపడిన చంద్రుడు ఆహరహము తూర్పునకు ప్రయాణము చేయును. అట్లు విడుల దేరునప్పుడు 12భాగాలకు వొకతిథి చొప్పున 360 భాగాలకు 30తిథులేర్పడును. అట్టి 12 భాగాలను ప్రయాణము చేయుటలో చంద్రుని కెంత సమయము పట్టునో ఆ కాలమే చాంద్ర మానమనియు, తిథి యని యూ గహింపవలెను.

"తిథిః కరణముద్యాహః పోరం సర్వ క్రియా స్మృతా।
వ్రతోపవాసయాత్రాణాం క్రియా దాస్త్రేణ్యహ్యతే।।"

తిథి, కరణము, వివాహ, క్షౌరాది సమస్త కార్యము, వ్రత, ఉపవాస, యాత్ర మొదలగునవి యు న్ని యూ చాంద్రమానముచేత నిర్ణయింపబడు చున్నవి.

"భచక్ర భ్రమణం నిత్యం నాక్షత్రం దినముచ్యతే।
నక్షత్రనామ్నామాసాస్తు జ్ఞేయాః పర్వాన్తయోగతః'

దైనిక భచక్రభ్రమణమొనర్చుటయే నాక్షత్రిక దినమనబడును. పూర్ణిమాంతాధిష్ఠిత నక్షత్రము యొక్క పేరుననే మాసము యొక్క పేరును తెలిసికొనవలెను.

"ఉదయాదుదయంధానోః సావనం తత్ప్రకీర్తితమ్।
సావనానిన్యురేతేన యజ్ఞకాల విధిస్తు తేః।
"సూతకాది పరిచ్ఛేదో దినమాసాభ్దన పథ
మధ్యమాగ్రహతుల్యస్తు సావనస్తేన గృహ్యతే"

సూర్యోదయము మొదలు సూర్యోదయము వరకగు కాలము యొక్క పేరు సావనము దీని చేతనే యజ్ఞకాల విధి యొక్క నిర్ణయమగుచున్నది.

సూతకాది అశౌచములు, దిన, మాస మరియు అబ్దపతి గ్రహము యొక్క మధ్యమ గతి కి సావనమానుసారముగా గ్రహించుట జరుగును.

"ఆదిత్య స్సంవత్సర ఏవ ప్రత్యక్షేణ ప్రియతమం విద్యాత్।
ఏతద్వై సంవత్సరస్య ప్రియతమగం రూపం"

సర్వగర్భుడు ప్రపంచమును సృష్టియించవలెనని తలంచి ఉత్తర దక్షిణ ధ్రువ నక్షత్రములను కట్టుకొయ్యలుగా నునిచి యారెంటి మధ్య సూర్యుని సృష్టించెను. ధ్రువనక్షత్రముల ఆకర్షణశక్తివలన గ్రహములును, నక్షత్రములును, భూమియు, ప్రపంచమంతయూ సృష్టియింపబడినది. గ్రహములు భూమియు, సూర్యాకర్షణ శక్తివలననే దిడుగుచున్నవి. అందువలననే సూర్యకుటుంబ మనబడుచున్నది. విటి మధ్యన క్రాంతి వృత్తముపై సూర్యుడు తిరుగుచున్నాడు. సూర్యుడు, భూమి ఏమానాంతర రేఖ మీదికి వచ్చినప్పుడు యేర్పడిన బిందువునకు పేషువున్న విషువ తిథి పేరు. అట్టి విషువతు నుండి సంవత్సరమును ఆరంభించుటయే పై వాక్యాధారములవలన శాస్త్రీయమని తేలినది.

అయన నిర్ణయము

"అయన ఇత్యయనం"-"భాస్కర పంథానే షణ్మాసా ఉత్తరాయణమ్: కర్కాదేస్తు తథైవస్యాత్ షణ్మాసాదక్షిణాయనమ్" "శౌత స్మార్తి నిత్యకర్మానుష్ఠానే సాయనాను కర కర్కాటక సంక్రాంత్యాదికృతః అయినద్వాయ కాలయితి యు క్తో క్ర తిః స్మృతి ర్మామవగంతవ్యమ్".

అందువలన సూర్యుని సాయన సుకరరాశి ప్రవేశము నుండి ఉత్తరాయణమనియూ. సూర్యుని కర్కాటకరాశి ప్రవేశము నుండి దక్షిణాయనమనియూ నిర్ణయించుటయే శాస్త్రీయము.

ఋతు నిర్ణయము

"ఋతుశ్చ ద్వౌ. ఋతవాదిత్యాస్సార్ధాత్రిర్మాసస్సః। అయి రగిచ్ఛతీతి ఋతుః। అశోకపుష్పవికాసాది అసాధారణ లింగమితి-వసంతాది కాలవిశేషఋతుః'-"భాస్కరకరసంక్రాన్తే షణ్మాసా ఉత్తరాయణమ్: కర్కాదేస్తు తథైవస్యాత్ షణ్మాసాదక్షిణాయనమ్: ద్విరాశినాథా ఋతవఃతథోపి శశి రాదయః। మేషదయోద్వాదశైతే మాసాస్తైయిరేవవత్సరః" "మృగాది రాశిదయభను రోగాత్ షట్కం ఋతూనాం శిశిరోపసన్తః। గ్రీష్మశ్చ వర్షాశరదశ్చతస్రస్తద్వద్ధేమంతనామా కథితోత్రషష్ఠః"- "యావిరాదిత్య పతి ర్గత్యభిస్తాభిః పర్జన్యోర్థరతి పర్జన్యే నౌషధి వనస్పతయాయం ప్రజాయన్తే"- ఇత్యాది వివిధ శ్రుతిస్మృతి ప్రమాణ వచనములవలన సూర్యుని సాయన మకరరాశి ప్రవేశము నుండి ప్రతి రెండురాశులకొక ఋతువు చొప్పున వరుసగా శిశిర, వసంత, గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, ఋతువులేర్పడుట శాస్త్రీయమగుచున్నది. చాంద్రమాత్ర, వైశాఖాది మాసములకు వసంతాది ఋతువులనంట గట్టుటకాని సూర్యుని నిరయసరాశి ప్రవేశాదుల వలన ఋతువులను నిర్ణయించుటగాని శాస్త్రీయము కాజాలదు.

"మేషాది యోద్వాదశైతే మాసాస్తైరేవ వత్సరః". అందువలన సూర్యుని సాయన మేషాది రాశుల ప్రవేశమునాటి నుండి మాసము లారంభించుట. "ద్వాదశ మాసా స్సంవత్సరః - అను శ్రుతి వాక్యమునకు విరుద్ధము కాకుండా సరిపోవుట వలన శాస్త్రీయమైనది.

"నక్షత్ర నామ్నామాసాస్తు జ్ఞేయాః పర్వాన్త యోగతః' అను సూర్యసిద్ధాంత వచనాధారముగ ఆయా మాసములలోని పూర్ణిములతోగూడిన చంద్ర నక్షత్రములకు సంబంధించిన పేరులనే ఆయా మాసములకు పెట్టుట శాస్త్రీయమై యున్నది.

తిథి నిర్ణయము

"యాత్రా వివాహోత్సవ జాతకాదౌ పక్షేపి పుణ్యేతిథిదేవ ఫలస్సుఖత్వం। స్యాత్పర్వదాత్మే, తేనసతిథ్యాదాం స్ఫుటక్రియాదృగ్గణజీ తెక్యకృద్యాః" (సిద్ధాన్త శిరో జీ)

ద్వాదశ వ్రతమాత్రక్రమేకం, తీర్థోనక్షత్రాధిక ఉతచ్చితేత, తస్మిన్ల్యాకం త్రిశతాని శంక పోర్పిణాః షష్టిర్న దలాదలాంశ" (శ్రుతి)

"దశీకృతం చక్రము శంతి దాసం కోదండ ఖండంఖలు తుర్యగోశమ్ "సంసాధ్య స్ఫుటతరం నిజంనలి కాది యంత్రేత్యః. తత్సంస్కృతి గ్రహేభ్యః కరవ్యో నిర్ణయాదేశా" (బ్రహ్మ సిద్ధాన)

"కాల సంసాధనార్థాయ తథా యంత్రాణి సాధయేత్।
ఏకాకీ యోజయేద్బీజం యంత్రే పన్యకారిణీ'
(సూ. సి.)

రవి చంద్రుల మధ్య దూరమునను సరించి 12 భాగాలకు నొక తిథి చొప్పున 360 భాగాలకు 30 తిథులగును. దీనినే చాంద్రమానమందుడు అట్టి చాంద్రమాన తిథులే దేవ, పితృ శ్రౌత, స్మార్తాది కర్మలకన్నిటికినీ ఆచరణ యోగ్యములగును. "గోళం దివ్యా పరిక్షేత్ క్షేప్తధ్రువకాన్వితం" అని యున్నది కాన గోళ యంత్రమును కట్టి అక్షాంశ రేఖాంశాలను గుర్తించి రవిచంద్రులమధ్య దూరము ఎన్ని భాగాలు గలదో పరీక్షించి తెలిసికొని తిథిని సాధించవలెను. రవి చంద్రులను దృగ్గోచరమగునట్లు సాధించవలెను. అనగా బీజ సంస్కారము చేయవలెను బీజ సంస్కారమనగా హెచ్చు తగ్గులను సరి జేయుట. (తప్పులను సరిదిద్దుకొనుట)

అట్టి బీజసంస్కృత రవిచంద్రులు ఆకాశములో. భచక్ర నిర్దిష్టమైన 360 భాగాలలో ఎన్నటి భూఖండమునకు ఏ సమయములో ఏ గ్రహము ఏ భాగంలో నున్నదో, తురీయాది యంత్రముల ద్వారా ఖచ్చితముగా తెలిసికొని గ్రహణాదులను, తిథ్యాదులను సాధించవలెను. ఇందుకు ఏయాణము "యస్మిన్ఏకే యత్రకాలేయేన దృగ్గణితైక్యకమ్। దృశ్యతే, తేన నక్షేణకురా తిథ్యాది నిర్ణయమ్"

మధ్యకాలములో కొందరు శాస్త్రజ్ఞానము లేనివారిచే సృష్టింపబడిన "బాణవృద్ధి-రసక్షయ" వాక్యము కొరకై ఆకాశములో స్వతంత్రముగా సంచరించుచున్న సూర్యచంద్రులను ధర్మశాస్త్రవిధులలో అపుట సంతప మగునా?

"ధర్మశాస్త్ర విధాదేతా స్వతంత్రాశ్శశిభాస్కరౌ।
చరన్తౌ దివితోశ్యాపవకాదుం రిమాస్థితః (వ్యాఖ్యాగణితమీమాంస)

అందువలన ద్విక్షిప్తి తిథులెశోత స్మార్తాదికర్మల కన్నిటికినీ గ్రాహ్యములని నిశ్చితాభిప్రాయము.

అయనాంశ నిర్ణయము

అయనాంశ విషయములో అనేక వివాదములున్నవి. ఈ వివాదములో అనేక మతములున్నవి. స్థూలప్రాచీనవాదులలో సుమారు ఇరవై మతములు గలవు

ఇదేవిధముగా దృక్పక్షివాదులలో అయనాంశ విషయమై రెండు మతములు కలవు.

మూల ప్రాచీనవాదులు ప్రత్యక్షమును వోప్పుకొనరు. అందువలన వారి యభిప్రాయములను మనము పరిశీలించవలసిన అవసరములేదు. ఇక దృగ్గణితవాదులలో ఎవరిది శాస్త్రీయమో తెలిసికొనవలసిన విధి యెంతో నా యున్నది.

సూర్యుడు పరిభ్రమించు క్రాంతి వృత్తము యొక్కయా మరియు విషువద్వృత్తము యొక్కయా సంపాతమే దైతే గలదో. అది నక్షత్రకక్షలోని ఏ బిందువు నుండి యారంభమయి నదో పరియు నేడు పైన చెప్పబడిన సంపాతమెవటగలదో. ఆ రెంటి యొక్క అంతరమునే ఆయనాంశమని వ్యవహరింతుడు. ఈ స్థానము ప్రారంభమందెడుటనుండెనో నిశ్చయించుకొనిన యెడల నేటి ఆయనాంశల నిర్ణయము సులభసాధ్యమగును.

ఈ అన్వేషణలో "పౌష్ణాంతే భగణః స్మృతః' అనువాక్యమునకు దారకును. ఈ రేవతీ నక్షత్రము యొక్క తారలలో దేనినుండి వేధించుటచే "పౌషాంతము' స్థిరీకరించబడునో తెలియుట కష్టము అతః వేదాంగ జ్యోతిషములో దనిష్ఠా నక్షత్రము నాదిగా గైకొని నక్షత్ర గణన మొనర్చబడినది. తదనుసారముగా నక్షత్ర ప్రమాణమైన 13°-20' చొప్పున (దనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి) అయిదు నక్షత్రములకు 666.40' లపై పౌష్ణాంతమగుచున్నది. అశ్విన్యారంభమైన యీ ప్రథమ సంపాతమైన యీ ప్రదేశము కూడా వేదయోగ్యమగుట లేదు. సూర్య సిద్ధాంతములో "పౌష్ణాన్తే భగణః స్మృతః' అని చెప్పి చిత్రా నక్షత్ర భోగము 180° అని చెప్పబడినది. "చిత్రామౌ కిక మేకం" చిత్రా నక్షత్రం ఒకటిచేదైతే ఆకాశమందు ప్రకాశించుచుండును. అందువలన, వేధించుటవలన వచ్చిన చిత్రానక్షత్ర సాయన భాగాలలో 180 భాగాలను తీసివేయగా వచ్చిన విలువలనే అయనాంశలని గ్రహించవలెను. రెండు మూడు సంవత్సరములు సక్రమమైన ఎద్దతిలో వేధించుటవలన యే అంతరమైతేగలుగుచున్నదో అదియే వార్షిక అయనగతియగును.

కొందరు పండితులు "చాయా గ్రాహ్య కరణాగతే"యను సిద్ధాంతము ననుసరించిన యెడల అయనాంశలను నిర్ణయింపవచ్చునని యందురు. కాని ఛాయార్కము గణితజ్ఞులందరికు వొకే రీతిగా వచ్చినను "కరణాగతము" మాత్రము అందరకు నొకరీతిగారాదు. అందు వలన అయనాంశ విలువలు మరల భిన్నాభిన్నములగును.

వాస్తవిక అయనాంశలు ప్రాప్తించుటకై నక్షత్ర చక్రపు ప్రారంభక బిందువు నన్వేషించుట ఎంతయిన అవశ్యకమై యున్నది. యీ విషయములో శ్రీ వెంకటేశ్వాపుకేతకరిగారు బహుళ పరిశ్రమజేసి చిత్రాతారను వేధించి అయనాంశలను నిశ్చయించి యున్నారు. ఇది యెంతైనా యుక్తి సిద్ధానాది సిద్ధాంతములకుగూడ స్వల్పాంతరములతో సమన్వయమగుచున్నది.

"సవత్స చిత్రా ప్రారంభస్థాన మిత్యాభిధీయతే"

శాస్త్రీయమగు చిత్రానక్షత్ర ఏక్షే అయనాంశలనే ప్రతుత్సము వారేర్పరచిన కమిటీవారు కూడా ఆమోదించుట ముదావహ విషయము

ఈ రీతిగా దృగ్గణితవాదులైన పంచాంగకర్తలు, భారత ప్రభుత్వము మొదలగు పెద్దలందరూ శాస్త్రీయమైన పంచాంగ నిర్మాణమునకై ప్రయత్నములు జరుపుచుండగా శ్రీశ్రీశ్రీ 1007 శ్రీమజ్జగద్గురువులు శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు శంకరాచార్య స్వాములవారు కూడా ఆగమ, గణిత, శిల్పశాస్త్ర సమస్తములో పండిత వర్యులు జరిపించి శాస్త్రీయ పంచాంగములకు శ్రీముఖము లిచ్చియుండుట జగద్విదితమే

జ్యోతిస్సిద్ధాన్త దృగ్గణిత శాస్త్రమునకు యద్వితీయమైన అపరాయణ జరుగుచుండుటకు శ్రీశ్రీశ్రీ 1008 శ్రీమజ్జగద్గురువులు శ్రీ జయేన్ద్ర సరస్వతీ స్వాములవారు తమ యా కంచి కామకోటి పీఠ ధర్మాసనము నుండి భారత ప్రభుత్వము వారు దేశమంతటా నొకే శాస్త్రీయమైన పంచాంగముండు నటుల రాజ్యాంగ పరమైన శాసనము చేయునట్లు ఆజ్ఞాపించగలరని వినయముగా విజ్ఞప్తి చేయుచున్నాను.

వరాహపురాణములో యీ క్రింది వాక్యాలలో యీవ్యావహమును ముగించుచున్నాను.

యస్మిన్ దేశేయదా కాలేయద్యత్సిద్ధాన్త మారభతేఉదయాస్తోగ్రహాణాం శ్శాస్త్రం గ్రహణం చంద్రసూర్యయోః। విధోర్వేలో కనంవాసి భిపే త్రిక్షిమాత్రకః।ఇష్టకాలేస్ఫుటాకృత్వా చంద్ర సూర్యౌ ప్రయత్నతః। తిథిమాసాద్యతుర్వితనాన్య ఘాతుకతంచన ప్రమాదాన్మృతరాల్లో భాద్యయాద్వాలజ్ఞయాతవా యో వతంమేన్యథా కుర్యాత్ పమ ద్రోహీనపంకయాంబ్రహ్మ హత్యాది పాపానాంకదా చిత్తిష్కృతిభవేత్। పమద్రోహార్జితం పాపం విధనంనై వగర్భతి యోమనసాపిమేద్వేహ్యేల్ కర్మణాఏవసాపిసాపివా। సద్రోహీ సర్వదేవానాంభవత్యేవన సంశయం॥

(వరాహ పురాణం 3వ అధ్యాయం 19నుంది 30 శ్లోకములు)

శ్రీమద్రామాయణ మధురస నిష్యందిని

"గత వ్యాసంలో రామాయణ రహస్యము" అను వ్యాసమున గాయత్రి మంత్ర ప్రస్తావన జేసి యుంటిని. దానిగురించి మరికొంత వివరణకు దొరకొందును"-రచయిత)

గాయత్రి మంత్రము సర్వశక్తి మంతుడైనపరమేశ్వరుని సద్యోజాత ముఖమున జన్మించి వేదమయుడైన బ్రహ్మచే ప్రథమమున సుపాసింపబడి ఆదిత్య మండలాంతర్గత పరమ పురుషుని స్థానిని లక్ష్యించి జనింపబడు పరమోత్కృష్టమంత్రము. లోకమున దీనికి ప్రథమ ప్రవర్తకులైన మహాపురుషులు వశిష్ఠ విశ్వామిత్రాగస్త్యులు. ఈ మంత్రరాజము మహామహిమాన్వితము గావున "నగాయత్రాః పరం మంత్రం నమాతుః పరదైవతమ్" శ్లాఘింపబడినది.

మనుష్యులు [మరణ ధర్మము గల ప్రాణులు] అమృతత్వము [చిరంజీవిత్వము] నాధించుటకును దరిద్రులు, ధన సంపాదన మొనర్చుటకును ఈ మంత్రము నిరంతరము జపింపదగునని ఋషిప్రణీతములు అనేక గ్రంథములందు నిర్దిష్టంబ విజయధన గావించి యున్నారు.

ప్రాచీనులిట్లు వినోళ్ళ కీర్తించిన ఈ మంత్రరాజమును ఆలంబన జేసుకొని ఆదికవి వాల్మీకి రామాయణమును గాయత్రి మంత్ర గర్భితమైన దిచ్చినాడు.

ఇందరిచ్చినదిమధురు కొనియాడిన ఈ మంత్రము సర్వలోక సుఖప్రాప్తి హేతువై కేవలము ఉపాసకులకు మోక్షము నొసగుటలోనే సంతృప్తి నొందునా! ఇహలోకమున నీ మంత్రోపాసన వలన-అత్యంతాధిక కాలమున ప్రయోజనము పొందుటకు వీలు గలదా? ఐనచోనేమి ప్రయోజనము సాధింపగలము? అను ప్రశ్నలను కొంత విరర్శించుకొందము. ఏలన మంత్రమనగా త్రికాలాబాధ్యమగు వరము సత్యమును, కాలనిబంధనకతీతమై ప్రయోజనమునిచ్చునదియనే యుండవలయునని మంత్ర ద్రష్టలగు ఋషీశ్వరులే నిబంధించిరి కదా?

"తజపః తదర్థ భావనమ్" అను పాతంజలయోగ శాస్త్రోక్తి ననుసరించి జపమనగా నర్థభావనము అనగా దాని యందిమిడియున్న అర్థమును తక్కగా గ్రహించి ఆచరించుట. అట్లు యర్థమును గ్రహించి, ఆచరించిననే దాని ప్రయోజనము పొందగల్గుదమనుట.

పూటుంబూరి సాయి సీతారామారావు

అట్లనిన వెంటనేమంత్రమును కోటాను కోట్లు జపమొనర్చుట దానికి గల నిబంధనలను యోగానాది ప్రక్రియలను ఆచరించుటయు జ్ఞప్తికి వచ్చి, దానియందొక నిస్పృహ, విస్పృహాయ దృష్టి ఏర్పడుట సహజము. అట్టి క్లేశావహమైన పంథా ననుసరించుట మంత్రవిధి ఐనచో అంతదీర్ఘకాలము దానిగురించి వ్యయమొనర్చుటకు మనకవకాశము లేదు కనుక దానియందు విముఖత ఏర్పడును. ఈ విముఖతకు అవకాశము గల్గకుండ నుండవలయ నన్నచో, దాని వాసనాత్మము మనకు దెలియవలయును. దాని నాచరించుట యందు మన మూహించినంత భయంకరమైన దీర్ఘకాలిక సాధన లేదనియు, సులభ సాధ్యమై సామాన్య మానవుని కందుబాటులో ఆ మంత్రవిధి యున్నదనియు, నట్లాచరించుట ప్రయోజనకరమనియు స్పష్టమైనచో, విముఖత క్షణమున మాయమై సుముఖత సత్యమగును. గావున మంత్రార్థమును, విపరించి సులభ మార్గమును జూపు సహాయకుడెవనగుడుపగాని, గ్రంథముగాన లభింపవలెనన్నది నిర్వివాదాంశము.

మంత్రమును శబ్దము వర్ణించినంతనే, జనసంఖ్య విధి నిషేధములు పరిమితముపై అనంతయము గల్గుచున్న, వి గావచి "మంత్ర విద్య" నశించుచున్నది.

గాయత్రి మంత్రము సులభ సాధ్యము. అర్థము వివరింపబడినచో బహుళ ప్రయోజనకరము బహుళ రుచికరము. నిశ్చయమయముగ ననుష్ఠించ యోగ్యమగునని విశ్వసయముగ జెప్పుదారు లేయకదా! మన్నింపబడినచో నేనట్టి పయత్నము గావింతును.

గాయత్రి మంత్రము త్రయీర్వృద్ధికరమని మని పుంగవులు జెప్పిన అంశమును వివరింప నుద్దేశించితిని.

బ్రహ్మవిద్య, పరావిద్య, అంతరాదిత్య విద్య మున గు ననేక నామములతో విర్దేశింపబడుచు గాయత్రి విద్యకు పరమ పయోజనము ఆయుర్వర్ధనము. ఇహలోకమున శాశ్వత జీవనము. బ్రహ్మపర్చినము, సమగ్ర జ్ఞానము సాధింపవలయునని గాయత్రి "అర్థ భావనమ" చేయవలసియున్నదనుకొంటిని

గాయత్రి ప్రథమాంగమగు దేవత స్వరూపమునకు [అనగా మనభావనకు రూపము] అర్థమిట్లు భావించుకొందుము " ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూపకల్పనమ్" యను యార్యోక్తిని పురస్కరించుకొని, ఋషి పుంగవు లేర్పరచిన ఆయుర్వృద్ధి రూపము మంత్రమున విదుస్నదు

"పరిశాదేవతా-అగ్నిర్ముఖం-బ్రహ్మశిరః శిరః
హృదయం రుద్రః-శిఖా-విష్ణుర్యోనిః-ప్రాణా-
పానవ్యానోదాన సమాన ప్రాణా
శ్వేతవర్ణా-
సాంఖ్యాయన సగోత్రా-గాయత్రీ-
చతుర్వింశత్యక్షరా
త్రిపదా షట్కుక్షిః-పంచశీర్షః-
ఉపనయనే వినియోగః
స్థూల శాస్త్రార్థము - సూర్యుడు ప్రతిపాదించుకున్న ప్రధాన దేవతగా నున్న, ఉపదేశకుడుగానున్న-చైతన్య శక్తి ప్రాణశక్తి, అంతరిక్ష వెడ్డు లాగ్ని, ముఖ్యమైన విద్యను-బ్రహ్మత్వము (శాశ్వతత్వము), జలము, ప్రధాన కేంద్రముగా నున్న విద్యను (వాయు సహాయమున) వ్యాప్తి చెందించుకొనదగు హృదయము గల విద్యను-లోకానాశనము (అపమృత్యు జయము) ముఖ్యమగు కోరికగా గల విద్యను-పార్థివులైన ఉపద్యాయులు అన్నాదులు లేక భుక్తియందుండు ప్రాణుల రక్షణము కొరకు భోగింపబడు పదార్థములుగల విద్యను ప్రాణాపానాదులైన వాయువుల సహాయము ప్రధానముగాగల విద్యను ప్రాణశక్తిని వ్యాప్తి నొందించుట ప్రధాన లక్ష్యముగా గల విద్యను-అసంఖ్యాకములైన ఆయనములు (లెక్కించ రానివి) ఇంద్రియ గోత్రములను (ఇంద్రియములు) రక్షించుకొనవలయును. కోరిక ప్రధాన లక్ష్యముగా గల విద్యను- గాయత్రిని ఇరువది నాలుగు వత్సరముల వయసు (యౌవనము) అతిరి (నాశరహిత) మిగా నిలుపుకొనదగు విద్యనుమాదు పర్తులు గల విద్యను షడ్రసములు (షడ్రస రసములు) మధ్యంభ్యాకములైన ప్రధాన వాయువులు- పద్మ కమలాసాదనములుగా గల విద్యను దరంజీవిత్వము (మృత్యుంజయము) పొందుటయను లక్ష్యమునకునుమవముగా ప్రయోజించుటకు (ప్రయత్నించుటకై) వినియోగింతము.

ఈ యర్థము మన ప్రధాన కామనకు-ప్రతి మానవునకుండు మృత్యుంజయ సాధన యను పవిత్ర భావనకు సమీచీనమై యున్నది.

ఇట్లు భావించిన తర్వాత దానిని సాధించుటకు మనము చేయు ప్రయత్నమున ప్రథమాచరణము "ప్రాణాయామము సులభముగా జేయుమార్గము విచారింపకున్న ఈ మంత్ర పవిత్ర భావన నిష్ప్రయోజనమగును. దీనికి దగిన కాలము నిర్దేశించిన అనుసరిస్తూ (శిగ పేజీలో)

(శిగ పేజీ తరువాయి)

తప్పించుకున్నాయ్ నేర్పుగా.

ఈసారి కోమ్లాపుకు కడుపు నుండిపోయి తిక్కలెరిగింది.

కసిగా మంచంమీది దుప్పటిలాగి గాలిలో విసిరి తిరగి గిరగిర త్రిప్పుతూ ఒ దోమల్ని దూరంగా వెళ్ళగొట్టి వచ్చి మంచంమీదిపార్శ్వాని 'హమ్మయ్య!' అనుకున్నాడు విండుగా ఉపరి పీల్చుకొంటూ—

"ఈ కోమ్లాప్ తడాకా అంటే మజాకాదు-చెరువుముందా దోమలు—" కసికొద్దీ తిట్టిపోసి మంచంమీదపడుకోబోతూ ఆశ్చర్యంగా అగిపోయాడు.

అంతలోనే "గియ్...." మంటూ దోమలు మసుకుకోవడం - ఈసారి నాలుగైదుచోట్లా ఒకేసారి 'చురుక్-చురుక్' మనడం జరిగిపోయింది

నిద్ర ఎప్పుడో ఎగిరిపోయిన కోమ్లాప్‌కు అదే స్థానంలో పోసం. ఏడుపూ ఒక్కసారిగా ముందుకొచ్చాయ్- వాటికోసోడు దోమలూ—

అలా తెల్లారి వరకూ వాటితో అవస్థపడుతూ కోమ్లాప్ అర్ధాత్రి జాగారం చేశాడు.

ఐతే-ఆరోజు మాత్రం ఆ కష్టమం ఎవ్వరితోటీ అనలేదు. 'అంతే సవ్వు కారేమో' అనిపించి మౌనంగా ఊరుకున్నాడు.

కాని అలాగే వరుసగా రెండు రోజులూ జరగడంతో ఇంటాబాళ్ళతో సంప్రదించక తప్పలేదు

అంతేకాకుండా గతరాత్రి కనీసట్టలేక "—ఎలాగే నా ఊర్మిళ దోమల అంతులేల్చుకోవాలని" ప్రతిజ్ఞచేశాడు కాబట్టి 'దాసికి ఇంట్లోవాళ్ళ సహాయం తీసుకోవడం తప్పనిసరి' అనిపించింది

ఇంటిలోపాదీ మొదట "అది అసాధ్యం' అని అనా, కోమ్లాప్ బలవంతంమీద ఒప్పుకోక తప్పలేదు.

"పరేడోమలు ఇక్కడకెందుకు వస్తాయ్... ఎలావస్తాయ్?"

"ఒకవేళ ఇవి తప్పిన దోమల దయ్యాలు కాబుగదా?' అ దోమలు పట్టి దయ్యాలై తనమీద పగతీర్చుకోవచ్చు యనే ఆలోచన రాగానే దోమ్లాప్ బలుపెట్టా పూనకం వచ్చిన వాడిలా వణికిపోయాడు.

కానీ మళ్ళీ అంతలోనే ధైర్యం తెచ్చుకున్నాడు. "దోమలు దయ్యాలౌతాయా-రావు, రావు, అలాఅనట్టు ఎక్కడా వినలేదు. కేవలం మనుషులు మాత్రమే దయ్యాలౌతాడు "

"-మర్నాటి ఇవి బచ్చితంగా ఈ ఊళ్ళో దోమలేనన్న మాట.

"-కానీ నిన్న వంపేశే తః రోజు పరేడ్ వచ్చినట్టుగా, ఈ రోజు వీటిని వంపేశే మళ్ళీ రేపు నెరే వచ్చు."

"వంపకపోతే తన ప్రాణాలు తీసేట్టున్నాయే ఇవి-"మరైతే ఏమి కర్తవ్యం?"

ఒక్కక్షణం అలా ఆలోచించాడు "దోమ!...అంతే...ముందు తప్పో దోమలన్నింటినీ చంపేయాలి ఇంతవరకూ తాను ఆలోచించలేదు కానీ పాపం-ఊళ్ళో వాళ్ళందరూ తనలాగే బాధ పడుతూ ఉంటారు."

"-తాను చిన్నప్పుడు ఈ ఊళ్ళో ఉన్నప్పుడు ఇన్ని దోమలు ఉన్నట్టుగా జ్ఞాపకంలేదు".

"-అంటే ఇవి ఈ మధ్యకాలంలో వచ్చి ఉండాలి...అబ్బ! ఎలా పెరిగిపోన్నారో వీళ్ళు"

"-పాపం. వాళ్ళకూ బాధగానే ఉండి ఉంటుంది. తాను పూనుకుంటానంటే అందరూ తప్పకుండా సహాయం చేస్తారు."

"అంతేకానీ ఈ పల్లెటూరి అనాగరికులకు స్వంత ఆలోచనలేమీ ఉంటాయా.

అలా-ఆలోచిస్తూనే అర్ధరాత్రి గడిపేశాడు.....మర్నాటు తెల్లవారగానే మొహం గడిగా. దాదాపు కడుక్కొని శివరామయ్య ఇంటికి వెళ్ళి పిల్లగా తన పాను ఆయన చివిని వేశాడు.

శివరామయ్య అంటే ఊరిలోని అందరికీ మర్యాదా, భక్తి, గౌరవ ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే శివరామయ్యగారి మాట అడ్డూరివాళ్ళకు శాసనంలాంటిదేనని చెప్పొచ్చు

శివరామయ్యకుదోమ్లాప్ అంటేమనసులో ఏమిందో గాని పెద్ద మాత్రం అభిమానాన్నే ప్రదర్శించేవాడు. శివరామయ్యకు ఒక్కగా నొక్క కూతురైన సరసలక్ష్మితో కోమ్లాప్‌కు ఉన్న స్నేహంవల్ల చిన్నప్పుడు కోమ్లాప్ తరచు శివరామయ్యగారిఇంటికి వెళ్ళటం తటస్థించేది. అలా ఎర్పడిన అనుబంధాన్ని సంబంధంగా మార్చుకోవాలని శివరామయ్య అనుకుంటున్నాడనుకునేవారు ఆ ఊరివాళ్ళు కానీ శివరామయ్య మనస్సులో ఏమిందో మాత్రం ఎవ్వరికీ తెలియదు

దోమ